
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
ఖమ్మం
శనివారం 31 ఆగష్టు 2024



ఖమ్మం జిల్లా పెద్ద ఆస్పత్రికి
## మోక్షం ఎప్పుడు ?







# ఖమ్మంలో భారీ వర్షం
## పలు మండలాల్లో మోస్తరు వాన

# ఇందిరా మహిళా శక్తి పథకం యూనిట్లు లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలి



ఇందిర మహిళా శక్తి పథకం క్రింద చేపట్టిన వివిధ యూనిట్లను లబ్ధిదారులకు అందజేసేందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులతో ఇందిర మహిళా శక్తి యూనిట్లపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అధికారులు క్షేత్రస్థాయిలో ఉం టూ మండల వారిగా మహిళా శక్తి పథకం కార్యాచరణ చేయాల న్నారు.

-4లో

# జిల్లాలో ముగ్గురు ఉన్న ఖమ్మం జిల్లా పెద్ద ఆస్పత్రి కి మోక్షం ఎప్పుడు ?













ఖమ్మం, ఆగస్టు 30, ప్రజా జ్యోతి:నెలల తరబడి శానిటైజర్ సమస్యతో బిల్డింగ్ నాలుగు వైపులా సానిటరీ పైపులు లీకుతో గోడల నిండా మలమూత్రాల వ్యర్థం కారుతున్న పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా ప్రజల ప్రాణాలతో చెలగాటము ఆడుతున్నారని ప్రగతిశీల మహిళా సంఘం పి ఓ డబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ శిరోమణి, పి వై ఎల్ రాష్ట్ర నాయకులు మందా సురేష్ లు విమర్శించారు.స్థానిక ఖమ్మం గవర్నమెంట్ హాస్పిటల్ మాతా శిశు ఆరోగ్య కేంద్రం ముందు పి వై ఎల్ ప్రగతిశీల యువజన సంఘం, పి ఓ డబ్ల్యు ప్రగతిశీల మహిళా సంఘుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ఉమ్మడి ఖమ్మం జిల్లా కు ఆరోగ్య కేంద్రం అయినా ప్రభుత్వ హాస్పిటల్ మరియు మాత శిశు ఆరోగ్య కేంద్రం బిల్డింగ్ నాలుగు వైపులా శానిటరీ పైపులు బ్లాక్ మరియు లీక్ అయి మలమూత్రల వ్యర్థం గోడల నిండా కారుతున్నాయి అని లేబర్ రూమ్ నుండి మొదలుకొని ఆపరేషన్ థియేటర్, 1,2 ఫ్లోర్లలో బాత్రూం లు మొత్తం బ్లాక్ అయి కంపు కొడుతున్నాయి అని వారు ఆవేదన వ్యక్తం చేశారు, మలమూత్రల వ్యర్థం వాసనా తట్టుకోలేక మెయిన్ గెట్ మూత వేసారే తప్ప బాగుచేయాలనే ఆలోచన రాలేదు అన్నారు, ఓపీ డాక్టర్ రూమ్ లు, పీడియాట్రిక్ విభాగాలల్లో ఉండే హ్యాండ్ వాష్ సింక్ లు కూడా లీక్ అయి చేతికి కట్లు వేసినట్టు బ్యాండెజ్ వేసారన్నారు, వేలాది మంది ప్రజలు వైద్యం కోసం హాస్పిటల్ కి వస్తే ఉన్న రోగాలు పోయి కొత్త కొత్త రోగాలు వచ్చే ప్రమాదం పొంచి ఉందని టీ హబ్ లో రేడియాలజిస్ట్ లేక స్కానింగ్ కోసం ప్రైవేటు డయాగ్నస్టిక్ ల్యాబ్ లను ఆశ్రయించి జేబులో ఉన్న కాస్తా డబ్బులు కాజేసుకొనే పరిస్థితి ఉన్నదని ఓపీ లో డాక్టర్ రాసే మెడిసిన్, పార్మసి లో లేక ప్రైవేట్ మెడికల్స్ కి వెళ్లి తెచ్చుకొనే పరిస్థితి ఏర్పడింది అని హాస్పిటల్ లో చూపించుకోవడానికి వచ్చే ప్రజలకు తగ్గట్టు వైద్య సిబ్బంది లేక ఒకొక్క సారి ఓపీ కూడా దొరకడం లేదని ప్రభుత్వాలు మారిన, ముగ్గురు మినిస్టర్లున్న పేదోని పెద్ద ఆసుపత్రి మెరుగుపడటం లేదని వారు ఘాటుగా విమర్శించారు. తక్షణమే హాస్పిటల్ మరియు మాత శిశు ఆరోగ్య కేంద్రం లో నెలకొన్న శానిటరీ, శానిటైజర్ సమస్యలను పరిష్కరించాలని, ఖాళీగా ఉన్న వైద్య సిబ్బంది పోస్టులు భర్తీ చేయాలని, అన్ని రకాల మందులు సదుపాయం కల్పించాలని, సీజన్, డెంగ్యూ వైరల్ జ్వరాలపట్ల వైద్య సిబ్బంది అప్రమత్తం అవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల మంగతాయి, పి ఓ డబ్ల్యు ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు ఝాన్సీ, జిల్లా సహాయ కార్యదర్శి శోభ, పి వై ఎల్ జిల్లా సహాయ కార్యదర్శి భరత్, జిల్లా నాయకులు చందు, నగర కార్యదర్శి రవీందర్, అశోక్, జడ మోహన్ రావు, వెంకటేశ్వర్లు, చందు, వనిత, సింధు, అంజలి, సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి.



సాయిస్ఫూర్తి మోటివేషన్ ప్రోగ్రాంలో సైకాలజిస్ట్ ...విజయలక్ష్మి



సత్తుపల్లి ఆగస్టు30 ప్రజా జ్యోతి. ఆర్ సి. : మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న అన్ని బ్రాంచీల విద్యార్థులకు ఇండక్షన్ ప్రోగ్రాం శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సైకాలజిస్ట్ శ్రీమతి పి .విజయలక్ష్మి హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కలిగి ఉండాలని, విద్యార్థులందరూ కలిసిమెలిసి ఉండాలని, ఈ కార్యక్రమం విద్యార్థులకు కళాశాలలో ఉన్న విధి, విధానాలు, ప్రక్రియలు, అభ్యాసాలు, సంస్కృతి విలువల, గురించి చెప్పటానికి ఉపయోగపడుతుందన్నారు. దీని ద్వారా సహజ అభ్యాసాన్ని భర్తీ చేస్తుందని, ప్రతి విద్యార్థి విజన్ కలిగి, పర్సనాలిటీ డెవలప్మెంట్, నిలబడి నిర్భయంగా ఉండటం, మన అంతరాత్మను అనుసరించాలని ,మన మనసును అదుపులో ఉంచుకోవాలని, విద్య, ఆరోగ్యం, ఆత్మీయ విశ్వాసం, వ్యక్తిత్వ వికాసం, మానవ విలువలు, జీవితంలో ఆనందం, సంతోషం, విజయం, ఓటమి, ఒత్తిడి, నైతిక విలువలు, మరియు సేవ మొదలగు విషయాలపై విద్యార్థులకు ప్రేరణతో కూడిన అవగాహన కల్పించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఊటుకూరు శేషారత్న కుమారి మాట్లాడుతూ మనిషి జీవితంలో ఆత్మ సంతృప్తి కొరకు, విలువైన సమయం, ఆదాయాలలో కొంత భాగాన్ని ప్రేమతో కూడిన సేవ కొరకు నిస్వార్థంగా, త్యాగం, చేసే వైఖరిని కలుగజేయడం మనసుకి తృప్తినిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి, డాక్టర్ ఎస్. కే మీరా, అన్ని విభాగాల అధిపతులు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో హలాల్ రహిత చికెన్ షాప్ ను ప్రారంభించిన నేరెళ్ల



ఖమ్మం టౌన్, ఆగస్టు 30, ప్రజా జ్యోతి : జిల్లా కేంద్రంలో హలాల్ రహిత జట్కా, ముర్ధార్ మాంసం విక్రయించే చికెన్ షాపును పాకబండ బజార్ బొనకల్ క్రాస్ రోడ్ దగ్గరలో శ్రీ దుర్గా చికెన్ షాప్ ను విశ్వహిందూ పరిషత్ ఉపాధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాసరావు ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ షాప్ లో హిందు బంధువులు అందరికీ హలాల్ రహిత జట్కా / ముర్ధార్ మాంసం ఈ చికెన్ షాప్ నందు విక్రయించబడునన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొప్రైటర్ రాజీవ్ చారి , విలసాగరపు నాగేశ్వరరావు , రజినీ , మాణిక్యాల రామ్మోహన్ రావు , పాలేపు రాము , బెండది శ్రీనివాస రావు , పిల్లలమర్రి వెంకట్ , రంజిత్ , వెంకట్ పాల్గొన్నారు .

# రహదారులను వెంటనే మరమ్మత్తులు చేయండి..ఎంఎల్ఏ మట్టా.



సత్తుపల్లి ఆగస్టు30 ప్రజా జ్యోతి ఆర్ సి. : అకాల వర్షం కారణంగా గుంతల బడిన, రహదారులను వెంటనే మరమ్మత్తులు చేయాలని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం పట్టణంలోని ఆమె పర్యటించగా స్థానిక రింగ్ సెంటర్ లో గుంతల మయంగా కనిపించడంతో అక్కడ వాటిని పర్యవేక్షించి వెంటనే రహదారులు, బిల్డింగ్ శాఖ అధికారులను మరమ్మతులు చేసి వాహనదారులకు, వాహానాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని చేరవాణిలో ఆదేశించారు. ఆమె గుంతలను పరిశీలిస్తుంటే ప్రయాణికులు ఒక్కసారిగా ఆగి చూస్తూ వున్నారు. ఇంత మంచి ఎమ్మెల్యే సత్తుపల్లి నియోజకవర్గానికి ఉండటం మనందరి అదృష్టమని పట్టణంలో చర్చాంశానియంగా మారింది. పలువురు నేటిజన్ లు అభినందనలు కూడా తెలియజేశారు.

# శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మి దేవికి భక్తులు ప్రత్యేక పూజలు



వైరా, ఆగస్టు 30 ( ప్రజా జ్యోతి ): ఖమ్మం జిల్లా వైరా శిరిడి సాయి మందిరంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మి దేవికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మందిర ప్రాంగణంలో మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పొడపాటి నాగేశ్వరరావు,లగడపాటి బోసు మిద్దె సుబ్బారావు ,నల మోతు వెంకటయ్య ,మాదినేని దుర్గాప్రసాద్ ,గోపాలకృష్ణ మాదినేని సునీత, నూకల అన్నపూర్ణ, అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు.

## 37 45 డివిజన్లో కమిషనర్ పర్యటన



ఖమ్మం కార్పొరేషన్, ఆగస్టు 30, ప్రజా జ్యోతి: శానిటేషన్ విజిట్ లో భాగంగా మున్సిపల్ కమిషనర్ 37 %45 పర్యటించి అక్కడ కమర్షియల్ షాప్ నుంచి చెత్త కలెక్ట్ చేస్తున్నారా లేదా ఆ ప్రదేశాల్లో ఎప్పుడు శుభ్ర పరుస్తున్నారు అనేది పరిశీలించారు. వినోద థియేటర్ రోడ్ లో పోస్ట్ ఆఫీస్ రోడ్డు, పాత బస్టాండ్ వెళ్లేదారి పర్యటించి అక్కడ శానిటేషన్ సిబ్బంది పని చేస్తూ ఉండగా వారితో మాట్లాడడం జరిగినది తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించాలని చెప్పడం జరిగినది. కాలువలను శుభ్రపరిచేటప్పుడు బూట్లు ధరించాలని కాలం శుభ్రపరిచిన ప్రదేశంలో నీ షాప్ ఓనర్స్ తో సంతకాలు సేకరించాలని కాలవల శుభ్రపరిచిన వెంటనే తీసినటువంటి చెత్తను వెంటనే అక్కడ నుంచి తరలించాలని అన్నారు కాలుల లో దోమల గుడ్లు పెట్టకుండా క్రమప్రాస్ప్రై పిచికారి చేయాలని బ్లీచింగ్ చల్లాలని చెప్పడం జరిగినది , క్రిస్టల్ బార్ సందులో పర్యటిస్తుండగా అక్కడ కాలువలో మొత్తం ప్లాస్టిక్ గ్లాసులు ఉన్నది గమనించిన కమిషనర్ గారు అవి ఎమ్మటే శుభ్రపరచాలని అక్కడ సానిటరీ ఇన్స్పెక్టర్ ఆదేశించడం జరిగినది తక్షణమే క్రిస్టల్ బార్ ఓనర్స్ కి ఫైన్ విధించాలని అన్నారు. షాపులలో ప్లాస్టిక్ రైట్ చేసి ప్లాస్టిక్ కవర్లు గ్లాసులు వాడుతున్న వారికి ఫైన్ విధించాలని సానిటరీ సూపర్వైజర్ ని ఆదేశించడం జరిగినదితక్షణమే స్పందించిన అధికారులు వారు బార్ ఓపెన్ చేసిన వెంటనే 2000 రూపాయల ఫైన్ విధించడం జరిగినది. తదనంతరం కమిషనర్ గారు డంపింగ్ యార్డ్ లో పర్యటించి అక్కడ కొద్దిగా కూడ నీరు ఆగకుండా చూడాలని, నీరు ఆగే ప్రదేశంలో వెంటనే మట్టితో నింపాలని ఖాళీగా ఉన్న ప్రదేశం లో మొక్కలను నాటాలని అధికారులు ఆదేశించడం జరిగినది , రోజు తెచ్చినటువంటి చెత్తని ఎక్కడ డంప్ చేస్తున్నారు అనేది పరిశీలించడం జరిగినది డంపింగ్ యార్డ్ లో రోడ్డు నిర్మాణం తక్షణమే చేపట్టాలని సాధ్యమైనంత త్వరగా రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని అన్నారు.

## నేడే డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం.



సత్తుపల్లి ఆగస్టు30 ప్రజా జ్యోతి. ఆర్ సి.: సత్తుపల్లి ఆర్టీసీ డిపోలో శనివారం డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం ను సాయంత్రం 3 గంటల నుండి 4 గంటల వరకు నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ యు. రాజలక్ష్మి ఓ ప్రకటనలో తెలిపారు. ప్రయాణికుల సమస్యలు ఏమి ఉన్నా 9959225962 ఈ నెంబర్ కు ఫోన్ చేసి డిపో మేనేజర్ దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్టీసీ అభివృద్ధికి తోడ్పడుతారని ఆకాంక్షించారు.

# ప్లాస్టిక్ గ్లాసుల వాడకంపై జరిమానా





ఖమ్మం కార్పొరేషన్, ఆగస్టు 30, ప్రజాజ్యోతి: ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్ ఆదేశాల మేరకు క్రిస్టల్ బార్ పక్కన కాలువలో ప్లాస్టిక్ గ్లాసులు కనిపించడం వల్ల క్రిస్టల్ బారి పై ప్లాస్టిక్ రైడ్ చేసి అక్కడ ఉన్నటువంటి సింగిల్ యూస్ ప్లాస్టిక్ మూడువేల రూపాయల వర్త్ చేసే గ్లాసులను రికవరీ చేయడం జరిగినది. ఆ గ్లాసులు అమ్ముతున్నందుకు రూ 2000 ఫైన్ విధించి మరల ఇలా కాలువలో గ్లాసులు వేసిన ప్లాస్టిక్ గ్లాసులు ఉపయోగించిన షాప్ మీద చర్యలు తీసుకుంటామని చెప్పడం జరిగినది. ఈ రైడ్ లో సానిటరీ సూపర్వైజర్ సాంబయ్య గారు, ఎస్ఐ మల్లయ్య గారు, ఎస్ఐ శీను గారు పాల్గొనడం జరిగినది

## గణేష్ నిమజ్జనం ఏర్పాట్లకు అన్ని శాఖలు సమిష్టిగా పనిచేయాలి



జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్



ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 30, ప్రజా జ్యోతి: వినాయక చవితి, గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను అన్ని శాఖలు సమన్వయంతో పక్కగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్తంభాద్రి ఉత్సవ కమిటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులతో వినాయక చవితి పండుగ, గణేష్ నిమజ్జనం ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యావరణ హిత మట్టి గణేషులు ప్రతిష్టించేలా విస్తృత ప్రచారం చేయాలన్నారు. పిఓపి విగ్రహాలతో ఎన్నో అనర్థాలు ఉన్నాయని, ప్రజల్లో అవగాహన కల్పించి, చైతన్యం తేవాలన్నారు. మండపాల ఏర్పాటుకు ముందస్తు అనుమతులు తీసుకోవాలన్నారు. మండపాల వద్ద పారిశుద్ధ్యం, విద్యుత్ ఏర్పాట్లు చేయాలని, పెద్ద విగ్రహాల మండపాల వద్ద తగు జాగ్రత్తలు తీసుకొనేలా కమిటీ ప్రతినిధులకు అవసరమైన సూచనలు అందించాలని, నిమజ్జనం సంబంధించి నిర్దేశించిన ప్రదేశాలలో పూర్తిస్థాయి బారికేడ్స్, పబ్లిక్ అడ్రస్ సిస్టం త్రాగునీరు, లైటింగ్, మొబైల్ టాయిలెట్ నిర్వహించాలని అన్నారు. నిమజ్జనం పాయింట్ల వద్ద క్రేన్లను ఏర్పాటు చేయాలని గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయాలని, వారి వివరాలు ముందుగానే జిల్లా యంత్రానికి అందించాలని మత్స్య శాఖ అధికారిని, నిమజ్జన పాయింట్ల వద్ద 108 వాహనాలు,ఏర్పాటు చేయాలని, ప్రతి పాయింట్ వద్ద, అలాగే మండల కేంద్రాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, అధికారులు ఉత్సవ కమిటీ మెంబర్లతో సమావేశాలు ఏర్పాటు చేసుకుని పండుగ, నిమజ్జనం సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రోడ్ల మరమ్మతులు చేయించాలని, విద్యుత్ వైర్లు వ్రేలాడకుండా చూడాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని ఆయన తెలిపారు. కమిటీ సభ్యులు ప్రతి ఒక్కరూ సహకరించాలని, మండపాలలో గణేష్ ప్రతిమ ను ప్రతిష్టించే సమయంలో పోలీసు శాఖ సహాయ పడుతుందని తెలిపారు. నిమజ్జనం వద్ద సీసీ కెమెరాలతో అన్ని శాఖల సమన్వయంతో కంట్రోల్ రూం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆన్నారు. నిమజ్జనం రోజున, రూట్ ప్లాన్ తయారుచేయాలని, షెడ్యూల్ ప్రకారం నిమజ్జనం త్వరితగతిన పూర్తి చేసేలా అన్ని చర్యలు తీసుకోవాలని, పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ విక్రమ్ సింగ్, అదనపు డిసిపి ప్రసాద రావు, జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, ఆర్డీవోలు గణేష్, రాజేందర్, స్తంభాద్రి ఉత్సవ కమిటీ బాధ్యులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంను ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేస్తాం

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు

ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 30, ప్రజా జ్యోతి: నగరాన్ని ప్రణాళికాబద్ధంగాఅభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మంత్రి నగరంలోని 18వ డివిజన్ లోని సీతారామ నగర్లో రూ. 135 లక్షల వ్యయంతో నిర్మించనున్న స్మార్ట్ వాటర్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. నిర్మాణ పనులు నాణ్యత తో, నిర్ణీత సమయంలోగా పూర్తి చేసేలా అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునకొల్లు నీరజ, డిసిసిబి చైర్మన్



దొండపాటి వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి పథకం యూనిట్లు లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలి






ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 30, ప్రజా జ్యోతి: ఇందిర మహిళా శక్తి పథకం క్రింద చేపట్టిన వివిధ యూనిట్లను లబ్దిదారులకు అందజేసేందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులతో ఇందిర మహిళా శక్తి యూనిట్లపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అధికారులు క్షేత్రస్థాయిలో ఉంటూ మండల వారిగా మహిళా శక్తి పథకం కార్యాచరణ చేయాలన్నారు. స్థానికంగా ఉన్న డిమాండ్ ను బట్టి యూనిట్ల ఎంపిక చేయాలన్నారు. బ్యాంకు లింకేజ్ రుణాలతో పచ్చళ్ళ తయారీ, కిరాణా, మొబైల్ టిఫిన్, టైలరింగ్, మెకానిక్, టీ స్టాల్, మెడికల్ షాపు, ఫర్టిలైజర్ షాప్, మీ సేవా, పాడి పశువుల, పౌల్ట్రీ, బోటిక్, లాండ్రీ, బ్యూటీపార్లర్ మొదలగు వివిధ వ్యాపార యూనిట్ల ఏర్పాటు కోరకు లబ్దిదారుల ఎంపిక చేపట్టాలన్నారు. యూనిట్లను నడుపుతూ, అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఒకే గ్రామం, ప్రాంతంలో ఒకే తరహా యూనిట్లు ఒకటి కంటే ఎక్కువ ఏర్పాటు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. యూనిట్ క్యాచ్ మెంట్ ఏరియా లాభదాయకంగా వుండేలా చూడాలని, మండలాల వారిగా గుర్తించి, ఎంపికయిన యూనిట్ల గ్రౌండింగ్ కు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. యూనిట్ల గ్రౌండింగ్ ప్రక్రియ వెంటనే ప్రారంభించాలని, వారం వారం వారిగా గ్రౌండింగ్ యూనిట్ల లక్ష్యం పెట్టుకొని, తదనుగుణంగా కార్యాచరణ చేయాలన్నారు. యూనిట్ల గ్రౌండింగ్ నుండి, యూనిట్లు ఆయా వ్యాపారంలో నిలద్రొక్కుకోవడానికి కొంతకాలం పాటు అధికారులు పర్యవేక్షణ చేస్తూ, సహాయ సహకారాలు అందించాలన్నారు. సృజనాత్మక యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద ఎంపిక చేసిన లబ్ధిదారులు సంపూర్ణంగా అభివృద్ధి చెందాలని, ఈ దిశగా వ్యాపార ధోరణితో ఎదగాలని, ఉత్సాహంగా ఉన్న మహిళా సంఘాలకు ప్రాధాన్యం కల్పించాలని ఆయన అన్నారు. యూనిట్ తో అభివృద్ధి చెందిన వారి సక్సెస్ స్టోరీస్ ఇతరులకు తెలిసేలా ప్రచారం చేయాలని, దీనితో ఇతరులు ప్రేరణ పొందుతారని కలెక్టర్ తెలిపారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో వ్యవహరిస్తూ మహిళాశక్తి పథకంలో నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. గ్రామాలలో సింగిల్ యూసెజ్ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, మహిళా స్వశక్తి సంఘాలకు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద అందించే రుణాలను సద్వినియోగం చేసుకునేలా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరా మహిళా శక్తి లో భాగంగా స్వయం సహాయక మహిళా సభ్యులను ప్రోత్సహిస్తూ, ప్రతి మహిళా సభ్యురాలు నెలకు కనీసం రూ. 15,000 వేల వరకు గ్రామంలోనే సంపాదించే విధంగా అవకాశం కల్పించాలన్నారు. జిల్లాలోని సంఘాలు, గ్రామ సంఘాలను ఏ, బి గ్రేడుల్లో ఉంచాలని, ఇందుకు ప్రతిఒక్కరు తమవంతు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, డిపిఎం లు, ఏపీఎం లు, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించండి....ఎంఎల్ఏ మట్టా.



మున్సిపల్ రివ్యూ మీటింగ్ లో పాల్గొన్న ఎమ్మెల్యే...మట్టా.



సత్తుపల్లి ఆగస్టు30 ప్రజా జ్యోతి. ఆర్ సి. : సత్తుపల్లి మున్సిపాలిటీలో శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మునిసిపల్ కౌన్సిలర్ లతో రివ్యూ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పారిశుద్ధ్యం, పరిశుభ్రతపై, ప్రత్యేక దృష్టి సారించాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వార్డులలో డ్రైనేజీలు, నాళాలు, ఎప్పటికప్పుడు శుభ్రం చేపించాలని, బ్లీచింగ్, ఫాగింగ్ చేపించాలన్నారు. ప్రతి వార్డ్ లోను మెడికల్ సిబ్బందితో జ్వర పరీక్షలు చేపట్టి, మెడికల్ క్యాంపు లు నిర్వహించి ప్రజలను జ్వర బారిన పడకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, వైస్ చైర్ పర్సన్ తోట సుజల రాణి, సిబ్బంది, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ కు ఎంపికైన గురుకుల పాఠశాల విద్యార్థులు.



ఏన్కూర్,ఆగస్టు 30,ప్రజా జ్యోతి.:ఏన్కూర్ మండలంలోని గురుకుల పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థులు ఏ. యోగేంద్ర వర్మ, ఏ.యోగేష్ లు రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ టెన్నికాయిట్ కు ఎం పికయ్యారు. ఈనెల 29వ తారీఖున ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడి యంలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందారు. సెప్టెంబర్ 1న నిజాంబాద్ జిల్లా ఆర్మూర్లో జరిగే రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీల్లో పాల్గొననున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ తుడి. శ్రీనివాస్ రెడ్డి, పి.ఈ.టి శ్రీనివాస్, ఉపాధ్యాయులు వీరిని అభినందించారు.

## డాక్టరేట్ గ్రహీత కొచ్చర్ల శ్రీనివాసరావుకు సన్మానం.



సత్తుపల్లి, ఆగస్టు 30:(ప్రజా జ్యోతి) ఉస్మానియా యూనివర్సిటీ చరిత్ర విభాగం నుండి ఏ బయోగ్రాఫికల్ స్టడీ ఆఫ్ జలగం వెంగళరావు అనే అంశం మీద పరిశోధన చేసి డాక్టరేట్ డిగ్రీ అందుకున్న కొచ్చర్ల శ్రీనివాసరావుని సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాఘమయి దయానంద్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దయానంద్ విజయకుమార్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ హాస్టల్లో పేద విద్యార్థులకు పోటీ పరీక్షల సర్వీస్ తో పాటు డిగ్రీ,జూనియర్ కళాశాలలో మానసిక వికాస మోటివేషన్ క్లాసులు అందిస్తూ యూట్యూబ్ ఛానల్ ద్వారా రాష్ట్రంలోని పేద పిల్లలకు పోటీ పరీక్షలకు ఉచిత గైడెన్ అందిస్తున్న శ్రీనివాసరావును ఎమ్మెల్యే అభినందించారు. సమాజ చైతన్యం కోసం అనేక సెమినార్లు ఇస్తూ వృత్తి పట్ల అంకితభావంతో సృజనాత్మక విద్య బోధనలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా జిల్లా కలెక్టర్ ,ఉన్నతాధికారుల నుండి అనేక ప్రశంసలు పొందిన శ్రీనివాసరావును సహ ఉద్యోగులు పట్టణ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో పీజిహెచ్ అసోసియేషన్ నక్క రాజేశ్వరరావు, జే.ఎల్ అసోసియేషన్ వేము ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయ సంఘం డి.వై రత్నం, పి.సురేష్,రిటైర్డ్ ఉద్యోగ సంఘం బూరుగు దాసు, యోగానందం, సుందర్ రావు తదితరులు పాల్గొన్నారు..

# నేడు ఉచిత కంటి వైద్యం మరియు ఆపరేషన్ శిబిరం




పెనుబల్లి, ఆగస్టు 30 (ప్రజాజ్యోతి): పెనుబల్లి మండల పరిధిలోని శ్రీ రాజసాయి మందిరం వి.యం బంజర వారి ఆధ్వర్యంలో మమత జనరల్ మరియు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఖమ్మం వారిచే పెనుబల్లి మండల కేంద్రంలో కొత్తగూడెం రోడ్డు నందుగల ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు ఈరోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత కంటి వైద్యం మరియు ఆపరేషన్ శిబిరం నిర్వహించనున్నారు. ఈ శిబిరంలో యం.డి డాక్టర్లు పాల్గొని విష జ్వరాలకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నారు. కావున పెనుబల్లి మండలం మరియు పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా శ్రీ రాజ సాయి మందిరం చేరిటబుల్ ట్రస్ట్ అధినేత జన్నారెడ్డి విజయ నరసింహారెడ్డి తెలిపారు. వివరాలకు 9866710909, 9963665762 నెంబర్లను సంప్రదించవలసిందిగా కోరారు.

## క్రీడల్లో రాణించిన అటవీశాఖ కళాశాల విద్యార్థులను అభినందించిన ప్రముఖులు..



తల్లాడ, ఆగస్టు 30 ( ప్రజా జ్యోతి న్యూస్): అటవీ కళాశాల, పరిశోధన సంస్థలో విద్యనభ్యసిస్తున్న తల్లాడ మండల విద్యార్థితో పాటు ములుగు జిల్లాకు చెందిన మరో విద్యార్థి క్రీడల్లో రాణించి సత్తా చాటారు. తల్లాడ మండలంలోని మిట్టపల్లి గ్రామానికి చెందిన పడిగల రాకేష్ డిస్కస్ త్రోలో రాణించి జిల్లా ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. శుక్రవారం సిద్దిపేట జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ నిర్వహించిన పోటీల్లో డిస్కస్ త్రోలో రాకేష్, 400 మీటర్స్ పోటీల్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన రఘువరన్ జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానాన్ని సాధించారు. ఈ సందర్భంగా వారిని నిర్వాహకులు అభినందించి ప్రశంస పత్రాన్ని అందించారు. ఒకే కళాశాలకు చెందిన ఇరువురు విద్యార్థులు ఈ రెండు పోటీల్లో రాణించటం పట్ల ఈ ప్రాంత వాసులు, ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థులను పలువురు అభినందనలు తెలిపారు.

# అంగరంగ వైభవంగా కనకదుర్గమ్మ జాతర, అంబరాన్నంటిన సంబరాలు

**ప్రతి ఏటా శ్రావణమాసం చివరి శుక్రవారం దుర్గమ్మ జాతర నిర్వహణ.**

**వంశ పార్య పరంగా జాతరలో మొదటి బండి లక్కరాజు వంశీయులది, పొలిమేరవద్ద మేకపోతు బలి సాంప్రదాయం మున్నూరు కాపులది**

**పూజా కార్యక్రమాలలో పుర ప్రముఖులు, వనంలో జనం సందడి..**





తిరుమలయపాలెం, ఆగష్టు 30, ప్రజా జ్యోతి : ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం కాకరవాయి గ్రామంలో ప్రతి ఏట అత్యంత వైభవంగా శ్రావణమాసం చివరి వారంలో కనకదుర్గమ్మ జాతరను, ఆలయ ధర్మకర్త లక్కరాజు ప్రసాదరావు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకుంన్నారు. బండెనక బండి కట్టి 16 బండ్లు కట్టి అంటూ రైతులు ఉత్సాహభరితంగా దాదాపు 300 పైగా బండ్లు కట్టి అమ్మవారికి మొక్కలు తీర్చుకున్నారు. ఆలయ ప్రాంగణం భక్తజన సందోహంగా మారింది. మొదటి బండి వంశపార్యపరంగా వస్తున్న లక్కరాజు వంశీయుల బండి ముందుంటుంది. ఎప్పటిలాగే ఈ సంవత్సరం కూడా లక్కరాజు వంశీయుల వారసుడు ప్రసాద్, ప్రవీణ్ పాల్గొని సొంత ఖర్చులతో జాతర నిర్వహించారు. మున్నూరు కాపు వంశీయుల చేతిలో సంప్రదాయ బద్ధంగా మేకపోతు బలి ఇచ్చి జాతరను ప్రారంభిస్తారు. కనకదుర్గమ్మకు మొక్కులు చెల్లించిన భక్తులు అనంతరం వారి వారి వ్యవసాయ క్షేత్రాలకు వారే వనభోజనాలకు వెళ్లడం అక్కడ అనాదిగా వస్తున్న సంప్రదాయం. శుక్రవారం కాకరవాయిలో నిర్వహించిన కనకదుర్గమ్మ జాతరకు భక్తులు భారీగా వచ్చారు. దాదాపు 100 ల సంవత్సరాల నుంచి కనకదుర్గమ్మ జాతర నిర్వహిస్తున్నట్లు స్థానికులు పేర్కొన్నారు.

సాంప్రదాయ బద్ధంగా జాతర నిర్వహణ... కాకరవాయి గ్రామవాసులు లక్కరాజు నారాయణరావు వంశీయులు, ప్రసాదరావు, ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలోనే కనకదుర్గమ్మ జాతర నిర్వహిస్తారు. గ్రామంలోని వారు వేరే ప్రాంతాల్లో స్థిరపడిన వారు కూడాఎక్కడ ఉన్న జాతరకు వచ్చి తీరుతారు. గ్రామస్తుల బంధువులతో కలిసి ఆనందంగా జాతరను జరుపుకుంటారు. దుర్గమ్మ గుడికి సమీపంలో రోడ్డుకు అడ్డంగా మామిడి తోరణాలు ఏర్పాటు చేసి గొల్ల కురుమల ఇంటి నుండి ఇచ్చిన గొర్రెపోతును మున్నూరు కాపు వంశీయులు మామిడి తోరణం వద్ద పొలిమేరలో గొర్రెపోతు బలి ఇవ్వడం ఆ ఊరి ఆచారం. గుడి చుట్టూ ఉన్నటువంటి దాదాపు 20 ఎకరాల చుట్టూ ఎడ్ల బండ్లు తిరుగాయి. లక్కరాజు వంశీయులు ప్రసాద్ రావు పులిహార అన్నదానం జరిపించారు. తాడికొండ ఆంజనేయులు, బోనగిరి మధు, ప్రసాదరావుకు సహకరించారు. గ్రామంలో పార్టీలకతీతంగా ఊరంతా కలిసి ఆటపాటలతో యువకులు నృత్యాలతో డప్పు చప్పులతో ఊరేగింపుగా వెళ్లారు. ఈ సందర్భంగా కనకదుర్గమ్మ గుడి వద్దకు చేరుకొని మొక్కులు చెల్లించారు. భక్తి భావంతో అమ్మవారి దర్శనం చేసుకున్నారు. హరిజనులు డప్పు చప్పులతో నాట్యం చేశారు. గుడి చుట్టూ మూడుసార్లు తిరిగి ఎడ్లబండ్లతో పిల్లాపాపలతో వనభోజనాలకు వెళ్లారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి



## పరిసరాల పరిశుభ్రత, దోమల నివారణ పై శ్రద్ధ వహించాలి

## ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్

తిరుమలాయపాలెం, ఆగస్టు 30, ప్రజా జ్యోతి : వర్షాకాలం సీజన్ దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి, దోమల నివారణ పై శ్రద్ధ వహించాలి, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని పరిసరాల పరిశుభ్రతతో ప్రజల ఆరోగ్యం ముడిపడి ఉందని, మురుగు కాలువల మురుగు ప్రవహించేలా కార్యదర్శులు చర్యలు తీసు కోవాలని ఎంపీడీవో షేక్ షీలార్ సాహెబ్ సూచించారు. ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కొక్కిరేణి గ్రామాన్ని సందర్శించి పలు వీధులను పరిశీలించి మురుగు కాల్వలు, వీధులు శుభ్రంగా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అక్కడ ఉన్న ఆరోగ్య కేంద్రం పరిసరాలను పరిశీలించారు. ఇంటింటికీ తిరిగి కుండీలు, డ్రమ్ములు, టైర్లలో నిల్వ ఉన్న నీటిని పారబోశారు. ఈ సందర్భంగా ఎంపీడిఓ మాట్లాడుతూ వారంలో ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటిస్తూ నిల్వ ఉన్న నీటిని పారబోసి నూతన నీటిని పట్టుకోవాలని సూచించారు. గ్రామంలో పారిశుధ్య పనులు, క్లోరినేషన్, బ్లీచింగ్ పౌడర్ చల్లాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి భవ్య, ఏఎన్ఎం విజయలక్ష్మి, ఆశ వర్కర్ విజయ, ఫీల్డ్ అసిస్టెంట్ షేక్ మియా తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మండపాలకు అనుమతులు తప్పనిసరి... ఏ.సి.పి.. రఘు.






సత్తుపల్లి ఆగస్టు30 ప్రజా జ్యోతి. ఆర్ సి . : వినాయక మండపాలకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని కల్లూరు ఏ.సి.పి అనిశెట్టి రఘు అన్నారు. శుక్రవారం సబ్ డివిజన్ వ్యాప్తంగా ఆయన ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ లో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సెప్టెంబర్ 7వ తారీకు నుండి ,వినాయక చవితి సందర్భంగా మండపాలను ఏర్పాటు చేసుకునేవారు పర్మిషన్ కచ్చితంగా తీసుకోవాలని, నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శాంతి ,భక్తితో పూజలు నిర్వహించుకోవాలని, ఎటువంటి అల్లర్లు లేకుండా చూసుకోవాలని, సంస్కృతిక కార్యక్రమాల ముసుగులో అసభ్యకరమైన లేదా అనైతిక ప్రదర్శనలు, ఆదవారి డ్యాన్స్ లు, నిర్వహిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముందుగా మండపం నిర్వహించేవారు ఒక కమిటీని ఏర్పాటు చేసుకోవాలని, పూర్తి బాధ్యత వారి మీద ఉంటుందన్నారు. విగ్రహాలు ప్రజా స్థలాల్లో ప్రతిష్టించాలి అనుకునేవారు స్థానిక పంచాయతీ నుండి పర్మిషన్ తీసుకోవాలని, లేదా వ్యక్తిగత స్థలములో పెట్టాలనుకుంటే ఆ యజమాని పర్మిషన్ తప్పకుండా కావాలన్నారు, విగ్రహం 5 అడుగుల ఎత్తు మించకూడదని, విగ్రహాల ఏర్పాటుకు, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకూడదని, ట్రాఫిక్ అంతరాయం కలగవద్దని, మైక్రో ఫోన్ల ధ్వని వ్యవస్థలను వినియోగించుకోవడానికి స్థానిక ఏ.సి.పి పర్మిషన్ కావాలని, రాత్రి 10 గంటల తర్వాత ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించవద్దని, మండపాలలో హుండీలు లేదా విలువైన వస్తువులు ఉన్నట్లయితే కమిటీ పూర్తి బాధ్యత వహించాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, విద్యుత్ కనెక్షన్ కోసం విద్యుత్ శాఖ నుండి తప్పనిసరిగా అనుమతి కావాలని, అన్ని లైటింగులు, ఎలక్ట్రికల్ ఏర్పాట్లు, సర్క్యూట్లను నివారించేలా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఇతర మతాల ప్రజలకు లేదా వారి పూజ స్థలాలకు ఎటువంటి ఇబ్బంది కలిగించవద్దని, ఏమైనా గొడవలు జరగకుండా శాంతి కమిటీ కూడా కావాలని, ఎవరైనా బలవంతంగా విరాళాలు సేకరిస్తే సెక్షన్ 308(2) మరియు 308(5) బి. ఎన్. ఎస్ క్రింద కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మండపాలను సందర్శించే భక్తుల నిరవధిక ప్రవాహం కోసం బారికేడ్లు ఏర్పాటు చేయాలని, ఊరేగింపు తేదీని ముందుగా ప్రకటించి పోలీసులకు తెలియజేయాలి అన్నారు. ఊరేగింపు సమయంలో డ్రైవర్ ఆధార్ కార్డు, లైసెన్స్ వివరాలు స్థానిక పోలీస్ స్టేషన్ సమర్పించాలని, పై నిబంధనలు అన్ని పబ్లిక్ నోటరీ ద్వారా ధ్రువీకరించి ప్రకటనలు సంబంధిత పోలీస్ స్టేషన్లో అందజేసి, పర్మిషన్ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐలు కిరణ్, వెంకటేష్, డివిజన్ ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# దయాకర్ రెడ్డి చేతులమీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందచేత..



తల్లాడ, ఆగస్టు 30 (ప్రజా జ్యోతి న్యూస్):తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ అధికారి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయం ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందుకున్నారు. తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన రంజిత్ కు ఈ చెక్కును శుక్రవారం అందించారు. గ్రామానికి చెందిన ముస్లిం మైనార్టీ సెల్ నాయకులు షేక్ యాకుబ్ పాషా కృషితో ఈ చెక్కు అందించారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ అనారోగ్యానికి గురైన కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయనకు యాకూబ్ పాషా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బోధ కాలు వ్యాధి గ్రస్తులను ప్రభుత్వం ఆదుకోవాలి



**10.000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలి. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద రాష్ట్ర నాయకులు సి.వై. పుల్లయ్య డిమాండ్**

తిరుమలాయపాలెం, ఆగస్టు 30, ప్రజా జ్యోతి : గ్రామీణ ప్రాంతాలలో రోజురోజుకీ బోదకాలు (ఫైలేరియా) విజృంభిస్తున్న కనీసం రక్త నమూనాలు సేకరించి వ్యాధిని అరికట్టే పరిస్థితి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుపోవట్లేదని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద రాష్ట్ర నాయకులు సి.వై. పుల్లయ్య అన్నారు. బోదకాలు బాధితులకు చాలీచాలని పెన్షన్ వల్ల చాలా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ప్రభుత్వం తగు చర్యలు తీసుకొని నెలకు 10.000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని. గ్రామాలలో వ్యాధిగ్రస్తులకు ఉచిత మందులు. దోమతెరలు. గ్రామాలలో దోమల నివారణ చర్యలు చేపట్టాలని. పర్సంటేజ్ పేరుతో చాలామందికి పెన్షన్లు రావట్లేదని ఇప్పటికైనా వారికి పెన్షన్లు వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ కి వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రం ఇచ్చిన సందర్భంగా వారు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి బోధ కాలు వ్యాధిగ్రస్తులకి వెంటనే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా సెక్రటేరియట్ సభ్యులు రేపాకుల శివలింగం, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపికేఎంఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు, తిరుమలాయపాలెం మాస్లైన్ మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు, బోదకాలు బాధితులు దారమల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణా జన సమితి జిల్లా కోర్డినేటర్ గా షేక్ సర్దార్ నియామకం



**ప్రొఫెసర్ కోదండరామ్ కి కృతజ్ఞతలు తెలిపిన సర్దార్**

బోనకల్,ఆగస్టు 30,ప్రజాజ్యోతి: తెలంగాణా జన సమితి జిల్లా కోర్డినేటర్ గా షేక్ సర్దార్ ఏకిగ్రీవంగా ఎన్నికయ్యారు.శుక్రవారం తెలంగాణ జనసమితి ముఖ్య నాయకుల సమావేశం ఖమ్మం నగరం లోని టీజేఎస్ నాయకులు గోపగాని శంకర్రావు నివాసం వద్ద సెప్టెంబర్ 30న జరిగే పార్టీ ప్లీనరీని ఉద్దేశి%శి%చుకొని పార్టీ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు.ఇటీవలే పార్టీ అన్ని కమిటీలు రద్దవ్వడంతో నూతన కమిటీల ఏర్పాటు చేయడం కోసం ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు నాయకులు తెలిపారు.ఈ సమావేశంలో పార్టీ సభ్యత్వాలు, మండల కమిటీ,గ్రామ కమిటీల నిర్మాణానికై నియోజకవర్గాల కోఆర్డినేట ర్ల,జిల్లా పార్టీ కోఆర్డినేటర్ల ఎన్నిక జరిగింది.ఖమ్మం జిల్లా పార్టీ కోఆర్డినేటర్ గా మండల కేంద్రంలోని ఆళ్లపాడు గ్రామానికీ చెందిన షేక్ సర్దార్ ని ఆ పార్టీ ముఖ్య నేతలంతా ఎన్నుకున్నారు. తెలంగాణ ఉద్యమనే పథ్యం,సర్దార్ ప్రొఫెసర్ కోదండరాం వెన్నంటే ఉంటూ జేఏసిలో కీలక పాత్ర పోషించారు. అనంతరం పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు పార్టీకి ఎనలేని సేవలు చేస్తూ వస్తున్నారు.అతని యొక్క సేవలను గుర్తించి,తనపై నమ్మకంతో పదవి బాధ్యతలు అప్పగించి జిల్లా పార్టీలోకి తీసుకోని జిల్లా పార్టీ కోఆర్డినేటర్ నియమించిన ప్రో కోదండరాంకి జిల్లా ఇంచార్జ్ గొపగాని శంకర్రావుకి జిల్లా పార్టీ ముఖ్య నాయకులకు సర్దార్ కృతజ్ఞతలు తెలిపాతు పార్టీని గ్రామ స్థాయి నుంచి పటిష్ట పరిచేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# కాంగ్రెస్ తోనే పేద ప్రజలకు ఆరోగ్య భరోసా



**ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు కల్లెం వెంకట్ రెడ్డి**

**సాయిగణేష్ నగర్ క్యాంపు కార్యాలయంలో మంత్రి పొంగులేటి సిఫారసు చెక్కుల పంపిణీ**

ఖమ్మం రూరల్, ఆగస్టు 30, ప్రజా జ్యోతి : కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే పేద ప్రజలకు ఆరోగ్య భరోసా సాధ్యమవుతుందని ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు కల్లెం వెంకట్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు హరినాథబాబు పేర్కొన్నారు. ఖమ్మం రూరల్ మండలం సాయిగణేష్ నగర్ లోని క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సిఫారసతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శుక్రవారం లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పేద ప్రజలకు అందని చెక్కులను సైతం రేవంత్ రెడ్డి చొరవ తీసుకుని లబ్దిదారులకు వాటిని అందించేందుకు కృషిచేస్తున్నారన్నారు. మంత్రి పొంగులేటి చొరవతో రిలీఫ్ ఫండ్ చెక్కులతో పాటు ముందస్తుగా ఎల్ వో సీ లను కూడా మంజూరు అవుతున్నాయన్నారు. 55 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 22 లక్షల విలువ చేసే చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మద్ది వీరారెడ్డి, బోడా వెంకన్న, ఏనుగు వెంకట్ రెడ్డి, దండ్యాల బాబు, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, వెంపటి రవి, అంబేద్కర్, రానేరు మురళి, వెంకట నారాయణ, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన గీత కార్మికులకు త్వరలో నూతన పెన్షన్లు మంజూరు



బిసిల అభివృద్ధికోసం పని చేస్తా
బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్

బోనకల్,ఆగస్టు 30,ప్రజాజ్యోతి: తెలంగాణ రాష్ట్ర బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ ని మండల కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షుడు కందుల పాపారావు హైద్రాబాద్ లోనీ మాసబ్ ట్యాంక్ లో గల ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పాపారావు గీత కార్మికుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వెళ్లారు.అనంతరం శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో బీసీలకు తన వంతు సహాయ సహకారాలు అందించి అర్హత కలిగిన వారికి బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇప్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అర్హత కలిగిన గీత కార్మికులకు అతి కొద్ది రోజుల్లో నూతన పెన్షన్లు మంజూరు చేయడం జరుగుతుందనీ అన్నారు.ప్రమాదవశాస్తూ గీత కార్మికులు మరణిస్తే వారికి ఐదు లక్షల వరకు ఎక్స్గ్రేషియా పెంచడం జరిగిందని తెలిపారు.గీత కార్మికులకు ప్రభుత్వమే సబ్సిడీ ద్వారా మోకులను పంపిణీ చేస్తుందని తెలియజేశారు.

## ఖమ్మంలో భారీ వర్షం



ఖమ్మం

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావం ఖమ్మం జిల్లాపై శుక్రవారం స్పష్టంగా కన్పించింది. ఉదయం నుంచి కొంత పొడి వాతావరణం ఉన్నప్పటికీ సాయంత్రం వేళ ఒక్కసారిగా వాతావరణంలో మార్పు కన్పించింది. ఖమ్మం నియోజకవర్గంలో దట్టమైన మేఘాలు అలుముకోవడంతోపాటు ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. ఖమ్మం నగరంలో దాదాపు 30 నిమిషాలపాటు భారీ వర్షం కురవడంతో జనజీవనం పూర్తిగా స్తంభించింది. దీంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. ఖమ్మంలోని ప్రధాన సెంటర్లలో నాలాలు పొంగడంతో రోడ్లమీద వరద నీరు భారీగా నిలిచిపోయింది. దీంతో పాదచారులు, ద్విచక్ర వాహనదారులు యాతన పడ్డారు. అలాగే, జిల్లాలోని పలు మండలాల నుంచి వివిధ పనుల నిమిత్తం ఖమ్మానికి వచ్చిన ప్రజలు కూడా తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. అలాగే, ఖమ్మం నగరంతోపాటు శివారు ప్రాంతాలైన చింతకాని, రఘునాథపాలెం, ఖమ్మం రూరల్ తదితర మండలాల్లోనూ మోస్తరు వర్షం కురిసింది. కాగా, ప్రస్తుతం వానకాలంలో సాగు చేస్తున్న వరి, పత్తి పంటలకు ఈ వర్షం ప్రాణం పోసింది. మిర్చి తోటలు సాగుచేసే రైతులకు కలిసివచ్చినట్లయింది. అలాగే, మరో రెండు రోజులపాటు జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు ప్రకటించిన విషయం విదితమే.

# ఉద్యోగ విరమణ అనంతరం కూడా సామాజిక సేవ చేయాలి

## టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు



బోనకల్,ఆగస్టు 30,ప్రజాజ్యోతి: ఉద్యోగ విరమణ అనంతరం కూడా సామాజిక స్పృహతో సమాజానికి సేవ చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని ఆళ్ళపాడు ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడు ఎంసిఆర్ చంద్ర ప్రసాద్ ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ శ్రీలత అధ్యక్షత జరిగింది.ఈ సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సమాజం భాగస్వామ్యంతోనే ప్రభుత్వ విద్యారంగం విరిజిల్లుతుందని కావున ఉద్యోగ విరమణ అనంతరం కూడా ఉపాధ్యాయ ,ఉద్యోగులు సామాజిక సేవలో భాగస్వామ్యం కావాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఉద్యోగ విరమణ పొందిన రోజే వారికి రావలసిన ప్రయోజనాలను ప్రభుత్వం ఇచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. ఎంసీఆర్ చంద్ర ప్రసాద్ వారి సర్వీస్ కాలంలో అనేకమంది విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరే విధంగా కృషి చేశారని అన్నారు. సన్మాన కార్యక్రమం ఉద్దేశించి ఎంఈఓ కొత్తపల్లి. వెంకటేశ్వర్లు, ఎంఎన్ఓ దామాల. పుల్లయ్య మాట్లాడుతూ యంసిఆర్ చంద్ర ప్రసాద్ సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయునిగా ఉద్యోగంలో జాయిన్ అయి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడిగా ఉద్యోగ విరమణ చేయడం అభినందనీయం అని వారి కుటుంబ సభ్యులందరూ ప్రభుత్వ విద్యారంగంలో ఉపాధ్యాయులుగా పనిచేయడం ఆదర్శనీయమని అన్నారు. విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి యంసిఆర్ చంద్రప్రసాద్ చేసిన సేవలు వెలకట్టలేనిది అని అన్నారు.ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి వీ .రాంబాబు, జిల్లా నాయకులు సదా బాబు, పి గోపాల్ రావు జిల్లా కోటయ్య చిన్న రంగారావు కే సౌభాగ్యలక్ష్మి, పి ఆర్ టి యు నాయకులు కే రామ్మోహన్ ఎం రవికుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీలత, ఆళ్ళపాడు మాజీ సర్పంచ్ మర్రి తిరుపతిరావు, బరకయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ నాగలక్ష్మి పాఠశాల ఉపాధ్యాయులు వీరభద్ర స్వామి సిహెచ్ వెంకటేశ్వర్లు, రాజ్ కుమార్, రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.


## అరెస్ట్ అయిన దొంగల ముఠా...





పెనుబల్లి, ఆగస్టు 30 (ప్రజాజ్యోతి): పెనుబల్లి మండలం వియం బంజర పోలీసులు శుక్రవారం సూరయ్య బంజర తండాకు చెందిన దొంగల ముఠాను అరెస్టు చేశారు. మండలంలో కొంతకాలంగా పంట పొలాలలోని మోటర్లు చోరీకి గురవుతున్న కారణంగా రైతులు ఆవేదన చెందుతున్నారు. రంగంలోకి దిగిన పోలీసులు శుక్రవారం సత్తుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ముత్తు లింగయ్య ఆదేశాలనుసారం వి.యం బంజర ఎస్సై వెంకటేష్ తన సిబ్బందితో సోదాలు నిర్వహించి సత్తుపల్లి రోడ్ లోని హెచ్ పీ పెట్రోల్ బంకు వద్ద అనుమానితులను గుర్తించి పోలీస్ స్టేషన్ కు తీసుకువెళ్లి ఎంక్వయిరీ చేయగా, వారు సూరయ్య బంజర తండాకు చెందిన దొంగల ముఠా అని తేలింది. వివరాల్లోకి వెళితే సూర్య బంజర తండాకు చెందిన ఒక మైనర్ బాలుడు చెడు వ్యసనాలకు బానిసై దొంగతనాలు చేస్తూ సులభంగా డబ్బు సంపాదిస్తూ జల్సాలు చేస్తూ ఉండేవాడని, తన స్నేహితులైన కేలోత్ రవి, కొర్రా బిచ్చా, కెలోత్ టక్రియ, శ్రీహరి, గోపాలస్వామి, రవీంద్రబాబు, సక్రు, ఉపేంద్ర లను కూడా దొంగతనాలకు అలవాటు చేసి ఒక ముఠాగా ఏర్పడి వేంసూరు, పెనుబల్లి తదితర మండలాల్లో పంట పొలాల్లోని మోటర్లు, విద్యుత్ కేబుల్ వైర్లు, ట్రాక్టర్ ఇంజు, ట్రాక్టర్ చింతకాయ, టైర్లు, ఫోన్ సిగ్నల్ టవర్ బ్యాటరీలు, మొదలైనవి దొంగతనాలు చేసి తక్కువ ధరకు అమ్మి వచ్చిన డబ్బులను అందరూ సమానంగా పంచుకునేవారని తెలిపారు. వీరి వద్ద నుండి దొంగతనానికి ఉపయోగించిన మోటార్ సైకిల్,1 ఆటో తో పాటు 8 బ్యాటరీలు, 2 ట్రాక్టర్ టైర్లు, ఒక ట్రాక్టర్ ఇంజు, 1 ట్రాక్టర్ చింతకాయ కాపర్ వైర్, మోటార్లు స్వాధీనం చేసుకుని వీరిపై కేసు నమోదు చేశామని పోలీసులు నిర్వహించిన మీడియా సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏసిపి రఘు, సత్తుపల్లి రూరల్ సీఐ ముత్తు లింగయ్య, వియ్యం బంజర ఎస్సై కే. వెంకటేష్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రేమకు గుర్తుగా... "హ్యాండ్ కాస్టింగ్"



ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్య మృతి
భార్య గుర్తుగా హ్యాండ్ కాస్టింగ్ చేయించిన భర్త

పెనుబల్లి, ఆగస్టు 30 (ప్రజాజ్యోతి): భార్య భర్తల వివాహ బంధంలో ప్రేమ, విశ్వాసం, భాగస్వామ్యం, సహనం, ఓర్పు ఉండాలి. అప్పుడే ఆ కాపురం పచ్చగా ఉంటుందని చెబుతారు. భర్తకి భార్య బలం కావాలి. కానీ, బలహీన కాకూడదు అంటారు. అయితే, ఓ వ్యక్తి పెళ్లి చేసుకున్న తర్వాత ప్రేమలో పడడం కాదు ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. వారి బంధం ఎంతో అన్యోత్యంగా సాగింది. వారి దాంపత్య జీవితంతో ఓ కూతురు కూడా పుట్టింది. కానీ, విధి చాలా విచిత్రమైనది. ఆ ఇల్లులను దూరం చేసింది. భార్య మరణాన్ని జీర్ణించుకోలేక జీవచ్ఛవంలా మారిన ఆ భర్త తన భార్య గుర్తుగా హ్యాండ్ కాస్టింగ్ చేయించి తన ప్రేమను చాటుకున్నాడు.ఖమ్మం జిల్లాలో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళ్తే. ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం ఎర్ర బంజర గ్రామానికి చెందిన అశోక్, పద్మ శ్రీ ప్రేమించుకుని 2006లో పెళ్లి చేసుకున్నారు. అశోక్ ప్రైవేట్ జాబ్ చేస్తూ సత్తుపల్లి పట్టణంలో స్థిరపడ్డారు. వీరికి ఒక కుమార్తె కూడా ఉంది. అయితే ఆనందంగా సాగుతున్న అశోక్ కుటుంబంలో విషాదం నెలకొంది. కొద్ది రోజులుగా అనారోగ్యానికి గురైన భార్య పద్మశ్రీ విజయవాడలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. ప్రేమించి పెద్దలను ఒప్పించి పెళ్లి చేసుకున్న తన జీవిత భాగస్వామి ఆకస్మికంగా మృతి చెందడంతో అశోక్ తట్టుకోలేకపోయాడు. భార్య గుర్తుగా తన చేయి, తన కూతురు చేయి, చనిపోయిన తన భార్య చేయిని కలిపి విజయవాడ నుండి ప్రత్యేకంగా వచ్చిన కాస్టింగ్ నిపుణులతో హ్యాండ్ కాస్టింగ్ తయారు చేయించి తన గుర్తుగా పెట్టుకున్నాడు. భార్య మృతితో అశోక్ జీవచ్ఛవం లా మారిపోయాడు. పెళ్లైన 16 ఏళ్లకే తన భార్యను కోల్పోయిన భర్త ఆవేదనను చూసి బంధువులు కంటతడి పెట్టారు. ఇక, భార్య గుర్తుకు తాను తయారు చేయించిన హ్యాండ్ కాస్టింగ్ అందరి హృదయాలను కదిలిస్తోంది.